ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతిపిత మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశం వారికి ఘనంగా నివాళి అర్పిస్తోంది.

2. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు గోవాలో పర్యటిస్తున్నారు.

3. ఉక్రెయిన్ సంక్షోభానికి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

4. ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటివరకు మొత్తం 70 పతకాలతో పతకాల పట్టికలో 6వ స్థానంలో కొనసాగుతోంది.

---------------------------------

**PREZ–PM-GANDHI**

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా దేశం ఆయనకు ఘన నివాళి అర్పించింది. దేశ రాజధానిలోని రాజ్‌ఘాట్ వద్ద ఉన్న బాపూజీ సమాధి వద్ద సర్వ ధర్మ ప్రార్థన సభ నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సర్వ ధర్మ ప్రార్థనలో పాల్గొని, జాతిపితకు పుష్పాంజలి ఘటించారు.

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్, అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా, న్యూఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు.

సంవిదాన్ సదన్ లో కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్, జితేంద్ర సింగ్, ఎల్. మురుగన్, బీజేపీ జాతీయ అధ్యక్షుజు నితిన్ నబిన్, రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యులు, ఇతర సీనియర్ అధికారులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**NSD**

**-----------------------------**

**Amith shah**

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనకు నివాళులర్పించారు. గాంధీజీ స్వరాజ్యాన్ని కేవలం స్వాతంత్ర్య లక్ష్యంగా మాత్రమే కాకుండా, ఆత్మగౌరవం స్వయం సమృద్ధికి పునాదిగా భావించారని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా  పేర్కొన్నారు.  స్వదేశీ భావన, స్వభాష, సంస్కృతి  పరిశుభ్రతలను మహాత్మ గాంధీ భారతీయ సమాజ  మౌలిక సూత్రాలుగా స్థాపించారని అమిత్ షా తెలిపారు. తెలిపారు.

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా హోం మంత్రి ఆయనకు పుష్పాంజలి ఘటించారు. జై జవాన్, జై కిసాన్' అనే నినాదంతో అన్నదాతలను, సరిహద్దు రక్షకులను దేశ   చిహ్నాలుగా శాస్త్రి తీర్చిదిద్దారని అమిత్ షా గుర్తుచేశారు. క్లిష్ట పరిస్థితుల్లో

లాల్ బహుదూర్ శాస్త్రి  నాయకత్వం , దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని హోం మంత్రి పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**BANGLADESH - GANDHI JAYANTI**

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా బంగ్లాదేశ్ లో భారత హై కమీషనర్ దినేష్ ద్వివేది నివాళులర్పించారు. జై జవాన్ – జై కిసాన్ అనే నినాదంతో దేశ నిర్మాణంలో రైతులకు, సైనికులకు ఉన్న పాత్రను లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ నినాదం ఆదర్శంగా తీసుకుని, ప్రస్తుత కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జై జవాన్ – జై కిసాన్- జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదాన్ని తీసుకున్నారని ఆయన వివరించారు.

మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతం నేటికీ ముఖ్య పాత్ర పోషిస్తుందని దినేష్ ద్వివేది అభిప్రాయపడ్డారు. హింస పెరుగుతోన్న నేటి సమాజంలో అహింస, సౌభ్రాతృత్వం ప్రాధాన్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. మానవ సమాజానికి అన్ని కాలాలకూ ఆమోదయోగ్యమైన సందేశం ఇచ్చినందువల్ల నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆరాధిస్తున్నారని ఆయన వివరించారు.

**NSD**

----------------------------

**Shivaraj singh**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు గోవాలో పర్యటిస్తున్నారు. పోండాలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన రైతులు, ప్రజలతో సంభాషిస్తారు. పంచాయతీ సభ్యులు, కౌన్సిలర్లు కూడా ఈ కార్యక్రమంలో  పాల్గొంటారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ గోవాలో -Goa Fresh బ్రాండ్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, గోవాలో పండించే వ్యవసాయ ఉత్పత్తుల బ్రాండింగ్  ప్యాకేజింగ్ ప్రక్రియలను  చేపడతారు.గోవా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించి ,వాటికి గుర్తింపు కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'గోవా ఫ్రెష్' బ్రాండ్‌ను రూపొందించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగంలోని సవాళ్లు,

రైతుల సంక్షేమం, గ్రామీణ జీవనోపాధి , గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. అనంతరం మంత్రి భారత వ్యవసాయ పరిశోధనా మండలి - సెంట్రల్ కోస్టల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ను సందర్శించి సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు.

**NSD**

-----------------------------

**Grama sabha**

గాంధీ జయంతి సందర్భంగా ఈ రోజు దేశవ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీలను బలోపేతం చేయడం, ప్రజా సేవలను మెరుగుపరచడం, గ్రామీణ భారతదేశంలో జీవన ప్రమాణాలను పెంచడం లక్ష్యంగా ఈ సభల్లో చర్చిస్తున్నారు. ఈ ప్రత్యేక గ్రామ సభలో ప్రజల ప్రణాళిక ప్రచారం -పీపీసీ 2026-27, సబ్కీ యోజన, సబ్కా వికాస్ కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తామని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ప్రచారం ద్వారా గ్రామ ప్రజల భాగస్వామ్యంతో 2027-28 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీలు తమ అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**PUTIN**

ఉక్రెయిన్ సంక్షోభానికి పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. తమ చర్చల సమయంలో మోదీ యుద్ధాన్ని ముగించే అంశాన్ని లేవనెత్తుతారని, శాంతియుత పరిష్కారంపై ఆసక్తిని చూపుతారని పుతిన్ చెప్పారు. భారతదేశ దౌత్య వైఖరి తటస్థంగా ఉన్నప్పటికీ, శత్రుత్వాన్ని అంతం చేయడానికి కృషి చేస్తోందని పుతిన్ అభివర్ణించారు. మోదీ నిరంతరం కొనసాగిస్తున్న చర్చలు, దౌత్యపరమైన ఆచరణాత్మక విధానం పట్ల పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

-----------------------------

**INDIA CANADA TRADE**

ఇంధన రంగం, కీలక ఖనిజాలు, ఏరోస్పేస్ రంగాలలో మరింత లోతైన సహకారం ద్వారా భారత్ ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వాలని కెనడా కోరుకుంటుందని కెనడా వాణిజ్య మంత్రి మనిందర్ సిద్ధూ తెలిపారు. మిల్వాకీలో జరిగిన జి-20 వాణిజ్య మంత్రుల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలు, సప్లై చైన్ బలోపేతానికి ఇరు దేశాలకు అపారమైన అవకాశాలను ఉన్నాయని చెప్పారు. భారత్, కెనడా ద్వైపాక్షిక వాణిజాన్ని ఐదు సంవత్సరాలలో దాదాపు 30 బిలియన్ డాలర్ల నుండి 70 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని సిద్ధూ తెలిపారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కోసం ఐదవ విడత చర్చలు సోమవారం ఒట్టావాలో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**CIVIL AVIATION REFORMS**

భారత విమానాశ్రయాలలో పనిచేసే ఉద్యోగుల కోసం విమానయాన భద్రతా ప్రక్రియలను మరింత సులభంగా వేగవంతంగా చేసే లక్ష్యంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పలు సంస్కరణలను ప్రారంభించింది. కొత్త ఢిల్లీలో నిర్వహించిన బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సంస్కరణలపై మీడియా సమావేశంలో పౌర విమానయాన కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా మాట్లాడుతూ... అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటిస్తూనే వర్క్ ఫ్లోలను డిజిటలైజ్ చేయడం, ప్రక్రియలను సరళీకరించడం, జవాబుదారీతనంతో కూడిన పాలన దిశగా వెళ్లడమే ఈ సంస్కరణల ఉద్దేశమని తెలిపారు. భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా నిలుస్తోందని 2014లో 74గా ఉన్న ఆపరేషనల్ విమానాశ్రయాల సంఖ్య జూలై 2026 నాటికి 165కి పెరిగిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------------
**Flydubai**

ఫ్లైదుబాయ్ సంస్థకు చెందిన టెల్ అవీవ్ వెళ్లే విమానాన్ని కూల్చేయడానికి యత్నించిన కో-పైలట్‌ను సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు అప్పగించింది. కాక్‌పిట్‌లో భారతీయ పైలట్ స్మిత్ మచ్చర్ పై కో-పైలట్ దాడి చేసిన ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు. బుధవారం రోజు సౌదీ నగరమైన తబూక్‌లో ఈ విమానం అత్యవసరంగా ల్యాండ్ కావడానికి కారణమైన ఈ ఘటనపై సౌదీ అధికారులు ప్రాథమిక విచారణ జరిపారు. విమాన ప్రయాణంలో కో-పైలట్ కెప్టెన్‌పై దాడి చేసినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందని సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

-----------------------------
**PM-SMIT**

దుబాయ్ నుండి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో కో-పైలట్ చేసిన దాడిని తిప్పికొట్టి 180 మంది ప్రాణాలను కాపాడిన సాహస భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మాట్లాడారు.

**NSD**

-----------------------------

**DAY ASIAN GAMES**

జపాన్ లోని నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడలలో భారతీయ అథ్లెట్లు అద్భుతమైన ప్రదర్శనను కొనసాగిస్తూ ఈరోజు వివిధ క్రీడల్లో పతకాలు సాధించారు. మహిళల బాక్సింగ్ 75 కిలోల విభాగంలో లవ్లీనా, చైనాకు చెందిన బావో జియిపై ఫైనల్‌లో 5-0 తేడాతో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. అంతకుముందు, భారత మహిళల రికర్వ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. అంకిత భగత్, కీర్తి శర్మ, కుంకుమ్ మోహద్‌లతో కూడిన త్రయం, ఫైనల్‌లో దక్షిణ కొరియాను 5-3 తేడాతో ఓడించింది.

కాగా భారత్ ఇప్పటివరకు 12 స్వర్ణాలు, 24 రజతాలు, 34 కాంస్య పతకాలతో మొత్తం 70 పతకాలు సాధించి పతకాల పట్టికలో 6వ స్థానంలో కొనసాగుతోంది.

**NSD**

**----------------------------**

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**----------------------------**

**NEELAM DP-II**
**02.10.2026**

**DAY ASIAN GAMES**

Indian athletes continued their strong performance at the ongoing Asian Games in Aichi-Nagoya, Japan, winning several medals across multiple sporting event today. In Boxing, Lovlina Borgohain clinched a historic gold medal in the women's 75kg category, defeating China's Bao Ziyi by a unanimous 5-nil decision in the final. It is India's only second gold medal in women's boxing at the Asian Games, following Mary Kom's gold in 2014.

Earlier, India's women's recurve archery team created history by winning its maiden Asian Games gold medal. The trio of Ankita Bhakat, Kirti Sharma and Kumkum Mohod defeated world champions South Korea 5-3 in a thrilling final.

India also secured a silver medal in the mixed recurve team archery

event. The Indian duo of Kumkum Mohod and Dhiraj Bommadevara finished runners-up after losing 3-5 to China in a closely contested final.

In sailing, Nethra Kumanan won the bronze medal in the women's dinghy event. The 29-year-old Indian sailor finished third with overall 14 points.

With these performances, India climbed to sixth position in the overall medal standings. The country's medal tally rose to 70 medals, comprising 12 gold, 24 silver and 34 bronze. <><>

**RUPESH/PTI/NET/1049 HRS**

**SHUKLA::ANJALI MP-II**
**02.10.2026**

**INDIA CANADA TRADE**

Canadian International Trade Minister Maninder Sidhu has said Canada wants to support India's economic growth through deeper cooperation in energy, critical minerals and aerospace. Speaking on the sidelines of the G20 Trade Ministers' Meeting in Milwaukee, Sidhu said India's growing energy requirements and efforts to diversify supply chains offer significant opportunities for both countries. Sidhu said India and Canada aim to increase bilateral trade from around 30 billion dollars to nearly 70 billion dollars within five years. He said the fifth round of negotiations for a Comprehensive Economic Partnership Agreement will begin in Ottawa on Monday, with both sides looking to conclude the talks in the coming months. He also highlighted Canada's potential as a major LNG and critical minerals supplier to India, particularly for electric vehicles and batteries.

The minister said the economic partnership should extend beyond trade to investments, research and collaboration. He said Canada welcomes Indian investment in its mining and energy projects, while Canadian companies are already involved in infrastructure projects in India. The two countries have completed four rounds of negotiations and are working towards concluding the trade agreement by the end of 2026.

**PUNEET SAXENA/IANS/MAIL/0754**

**NEELAM DP-I**
**02.10.2026**
**PARLIAMENT - GANDHI SHASTRI TRIBUTES**

Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Union Ministers Rajnath Singh, J P Nadda, Kiren Rijijiu, Arjun Ram Meghwal, Jitendra Singh and L Murugan today paid floral tributes to Mahatma Gandhi and Lal Bahadur Shashtri at the Samvidhan Sadan in New Delhi. BJP president Nitin Nabin, Congress president and Leader of Opposition in Rajya Sabha Mallikarjun Kharge, Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, Members of Parliament, Senior officials of Parliament and school students also paid tributes.

**<><>ANUPAM/1124**

**SHUKLA MP-I 02.10.2026**
**REV. LAL BAHADUR SHASTRI**

The Nation also pays homage to former Prime Minister Lal Bahadur Shastri on his 122nd birth anniversary today. He was born on 2nd October 1904 in Pandit Deen Dayal Upadhyaya Nagar, previously known as Mughalsarai in Uttar Pradesh. As a teenager, he joined India's freedom struggle and participated in the Non-Cooperation Movement in 1921. Following Independence, Shastri held several important positions in Uttar Pradesh and later in the Union Government.

**Prime Minister Narendra Modi paid floral tribute to the former Prime Minister at his Memorial Vijay Ghat in the national capital this morning.**

**TV/NET/0804**

**SHUKLA MP-I 02-10-2026**

**PM-GANDHI**

On the occasion of Gandhi Jayanti, Prime Minister Narendra Modi has said that Mahatma Gandhi's entire life is a beacon of truth, non-violence, compassion, and service. Sharing a social media post, Mr Modi noted that Bapu's ideals will continue to pave the way for humanity in every era. He wished that the timeless message of Mahatma Gandhi keep guiding the

countrymen towards a better society and a Viksit Bharat.

**PRIYA/0808HRS**

**SHUKLA MP-I 02.10.2026**
**REV. GANDHI JAYANTI**

The Nation pays homage to the Father of the Nation, Mahatma Gandhi on his 157th birth anniversary today. A series of functions are being organized across the country and by Indian Missions abroad. **A Sarva Dharma Prarthana Sabha was organised at his Samadhi - Raj Ghat in the national capital. Prime Minister Narendra Modi paid floral tributes to Mahatma Gandhi at his memorial in Raj Ghat this morning.**

**TV/NET/0758**

**SHUKLA MP-I 02-10-2026**

**SHASTRI-TRIBUTE**

Vice President C.P. Radhakrishnan, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla and Delhi Chief Minister Rekha Gupta paid tributes to former Prime Minister Lal Bahadur Shastri at Vijay Ghat on the occasion of his birth anniversary.

**PRIYA/0812HRS**

**Flydubai'**

Saudi Arabia has handed over to UAE, the co-pilot who made abortive attempt to crash Flydubai's Tel Aviv bound plane. Investigators are probing the attack on Indian pilot Smit Machchhar by the co-pilot in the cockpit. The development came after Saudi authorities conducted a preliminary investigation into the incident, that forced the flight to make an emergency landing in the Saudi city of Tabuk on Wednesday. Saudi Arabia's Interior Ministry said its initial investigation indicated that the co-pilot has assaulted the captain during the flight. The preliminary investigation was conducted in coordination with security teams from the UAE. Investigations into the incident, which occurred while the plane was flying over Saudi Arabia, are still in their early stages.

**<><><>**

**Putin**

Russian President Vladimir Putin has said that Indian Prime Minister Narendra Modi has very good ideas aimed at finding a mutually acceptable solution to the Ukraine conflict. Speaking at the Valdai Forum, Mr Putin noted that Mr Modi regularly raises the topic of ending the war during their discussions and shows strong interest in a peaceful settlement. Mr Putin described India's diplomatic position as neutral yet deeply invested in bringing the hostilities to an end, while Mr Modi has previously emphasized that India stands firmly "on the side of peace". Mr Putin expressed gratitude for Mr Modi's persistent engagement and practical approach toward dialogue and diplomacy.

**<><><>**

**NEELAM DP-I 02.10.2026**

**PM-SMIT**

Prime Minister Narendra Modi today spoke to brave Indian pilot Captain Smit Machchaar whose heroics in thwarting off an attack by his co-pilot saved 180 lives on the flydubai flight from Dubai to Tel Aviv. Captain Machchhar gave details of his experience to the Prime Minister and spoke of what gave him courage during the incident. The Prime Minister applauded his bravery and wished him a quick recovery.

**<><>ANUPAM/1150**

**SHUKLA :: JAIRAJ DP-II 02.10.2026**

**BANGLADESH - GANDHI JAYANTI**

Indian High Commissioner to Bangladesh, Dinesh Trivedi, today extended his warm greetings to everyone on the occasion of the birth anniversaries of Mahatma Gandhi and former Prime Minister Lal Bahadur Shastri. He said that former Prime Minister Lal Bahadur Shastri gave the slogan, “Jai Jawan, Jai Kisan.” In today’s era, Prime Minister Narendra Modi said, “Jai Jawan, Jai Kisan, Jai Vigyan, Jai Anusandhan.” He further said that Mahatma Gandhi’s message of non-violence is particularly important today. Violence has increased across the world, and in such circumstances,

Gandhiji's message of non-violence and brotherhood becomes even more relevant. He said that even after so many years, Mahatma Gandhi remains loved by people across the world because his message will always remain relevant to humanity. He prayed that Mahatma Gandhi's dream of Ram Rajya may be established not only in Hindustan but across the entire world.

**AKHLESH SHARMA/DHAKA/MAIL/1018 HRS.**

**SHUKLA MP-I 02-10-2026**

**CIVIL AVIATION REFORMS**

The Ministry of Civil Aviation (MoCA) has initiated a series of reforms to make aviation security processes simpler and quicker for the people working at Indian Airports. Briefing the media on the Bureau of Civil Aviation Security (BCAS) Reforms to Improve Operational Efficiency and Ease of Doing Business in New Delhi, Civil Aviation Secretary Samir Kumar Sinha said that these sweeping changes aim to digitize workflows, making processes simpler, and transition towards accountability-driven governance while maintaining the highest security standards.

The Ministry informed that BCAS has streamlined the security clearance framework by moving towards a category-and contract-agnostic security clearance which is applicable across the nine identified categories of aviation entities. It is proposed to remain valid for five years as part of these reforms. BCAS has also introduced a more structured and time-bound approach to security vetting of airport infrastructure. It emphasise on obtaining and communicating all necessary clarifications at one stage, prescribed timelines at different stages and closer monitoring of pending cases. To transform the Aerodrome Entry Permit system the BCAS has initiated an end-to-end digital workflow to streamline the entire process. The system provides for online registration and application, document submission, digital scrutiny and verification, defined approval workflows and digital issuance, with facial biometric verification. The system is being implemented as a common platform across all 169 airports.

The Ministry highlighted that these reforms are essential as Indian has become world's third-largest domestic aviation market with number of operational airports has grown from 74 in 2014 to 165 in July 2026. It has

added that these reforms are part of the broader vision of Viksit Bharat @2047 and the effort to build a future-ready aviation security regulatory framework that can keep pace with a rapidly expanding aviation sector.

**ANKIT/CB/0717**

**SHUKLA** **MP-I** **02.10.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall today over parts of Arunachal Pradesh. The Weather Agency also predicted thunderstorms and lightning conditions today over parts of Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal. Similar weather conditions are likely today in places over Odisha, Sub-Himalayan West Bengal, Andhra Pradesh, Sikkim and parts of north-eastern states.

**PRIYA/0629**